GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 187 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం - ఫిబ్రవరి 21-2024 | పేజీలు : 3

యాదాద్రి పాతగుట్టలో ఘనంగా

వార్షిక బ్రహ్మోత్సవాలు

టీ మీడియా, ఫిబ్రవరి 20, యాదాద్రి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి. స్వస్తివాచనంతో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు.. మంగళవారం ధ్వజారోహణం, గరుడ అళ్వారుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగనుంది. అలాగే బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 తేదీన ఎదుర్కోలు, 22వ తేదీన తిరుకల్యాణం, 23 తేదీన దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి. ఫిబ్రవరి 25 తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగియనున్నాయి.



రైతుబంధులో...

'రాబంధు'ల వాటా

రూ. 10 వేల కోట్లు

- లక్ష మంది 25కరాలు పై బడిన వారు
- వారి లో 25మంది కి 100ఎకరాలు పై గా భూమి
- లబ్ధి ధారుల్లో రియల్,పారిశ్రామిక దిగ్గజాలు, కాంట్రాక్టర్లు
- లబ్ధి దారులు జాబితా నిశిత పరిశీలన లో ప్రభుత్వ యంత్రాంగం

టి మీడియా, ఫిబ్రవరి 20, హైదరాబాద్ బ్యూరో :

40 శాతం రైతుబంధు పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద వ్యాపారస్తులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు. వృత్తి విద్యా నిపుణులు, రియల్ ఎస్టేట్ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు, సెలబ్రిటీలు, ఇతర సంపన్న వర్గాలు సొంతంగా పొందుతున్నారు. వీళ్లు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కానీ , అవస్థలు కానీ, అప్పులు కానీ లేని సంపన్న వర్గం. ఫలితంగా సాలీనా 9 నుంచీ 10 వేల కోట్ల రూపాయలు సంపన్న వర్గాల చేతిలోకి చేరిపోతున్నాయి.తెలంగాణ ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం. వ్యవసాయ ఉత్పాదకతను, రైతులకు ఆదాయాన్ని పెంపొందించడానికి , రైతులను అప్పుల ఊబిలో కూరుకుపోకుండా 2018-19 ఖరీఫ్ సీజన్ నుండి వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం 'రైతు బంధు' పథకాన్ని గత ప్రభుత్వం మొదలు పెట్టింది. ఈ పథకం భూమి యజమానులందరికీ వారి వ్యక్తిగత ఆదాయం, సంపదతో సంబంధం లేకుండా చెల్లిస్తుంది. కానీ అసలు వ్యవసాయాన్ని సాగుచేసే రైతుకు మాత్రం ప్రయోజనం లేదు.60శాతం భూమి వీరి చేతుల్లోనే తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్) 2022 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం సుమారుగా వ్యవసాయపు సాగు భూమి. కోటి 60 లక్షల ఎకరాలు, సాగుచేసే రైతులు 70,00,286 (పోడు భూమి రైతులు) మంది ఉన్నారు.సన్నకారు రైతులు..2.5 ఎకరాలు కంటే తక్కువ భూమి కలవారు.. 47,86,161 మంది, చిన్నకారు రైతులు 2.5 నుంచి 5 ఎకరాల లోపు గలవారు.. 11,50,339 మంది, మధ్య తరగతి రైతులు...5 నుంచి 10 లోపల కలవారు.. 4,73,387 మంది, పెద్ద రైతులు. 10 నుంచి 25 లోపల కలవారు.. 94,558 మంది, అతి పెద్ద రైతులు .25 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ కలవారు.. 6900 మంది.ఇందులో బీసీ రైతుల శాతం 48%, వారి సంఖ్య 34,80,994 మంది. వారి వద్ద ఉన్న భూమి 71.47 లక్షల ఎకరాలు, ఎస్టీ రైతుల శాతం 13%, వారి సంఖ్య 8,23,799 మంది. వారి వద్ద ఉన్న భూమి 19.29 లక్షల ఎకరాలు. ఎస్సీ రైతుల శాతం 9%, వారి సంఖ్య 8,54,151 మంది. వారి వద్ద ఉన్న భూమి 13.53 లక్షల ఎకరాలు. ఓసి రైతుల శాతం 30 %, వారి సంఖ్య 13,41,342 మంది, వారి వద్ద ఉన్న భూమి 44.41 లక్షల ఎకరాలు, 25 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ ఎకరాలు గలవారు కొద్ది మంది ఉన్నపటికీ వారి వద్దనే వేలాది ఎకరాల భూమి ఉండటం గమనించదగిన విషయం. ఇందులో ఎస్సీ వర్గాలకు చెందిన వారు 65 మంది, ఎస్టీ వర్గాలకు చెందిన వారు 153 మంది, బీసీ వర్గాలకు చెందిన వారు 1215 మంది ఓసీ, ఇతర ఉన్నతవర్గాలకు చెందిన వారు 5467 మంది ఉన్నారు. వీరిలో కనీసం 500 మందికీ 50 -100 ఎకరాలకు పైగా భూమి ఉంది. కుటుంబాలను పరిగణలోనికి తీసుకున్నట్లయితే కేవలం 2-3 శాతం మంది వద్దనే కనీసం 14 నుంచి 15 లక్షల ఎకరాలు భూమి ఉంది.

సి ఎం గా రేవంత్ రెడ్డి బాధ్యత లు చే పట్టగానే పాల న లో తన మార్క్ లో గత ప్రభుత్వ పథకాలు అమలు పై సమీక్షా చేపట్టరు.లబ్ధిదారులు అర్హత ల పై దృష్టి పేట్టారు. గత అన్నిసంక్షేమ పథ కాలు కోనసాగించాలి అనే విధానం తో ఉన్న రేవంత్ సర్కార్ రైతు బంధులో రా బందులు పై నిశిత పరిశీలన చేస్తోంది.

సాగు రైతు కన్నీళ్ళు అగేదెట్లా...

రైతు బంధు పథకం ఆర్థికంగా అభివృద్ధి చెందిన అనేక మంది సంపన్న వ్యక్తులు వ్యవసాయ భూములను కలిగి ఉన్నటువంటి వ్యక్తులందరికీ ఈ పథకం ప్రయోజనాలు అందుతున్నాయి. కానీ అరుగాలం కష్టపడి సాగు చేసే రైతుకు ఎంత మాత్రం కాదు. విచిత్రంగా ఇటీవల కాలంలో ధనవంతులైన భూ యజమానులు వ్యవసాయ కూలీల కొరత కారణంగా కష్టపడి పని చేయడానికి ఇష్టపడక తమ భూములను ఆరుగాలం కష్టపడి పనిచేసే పేద రైతులకు కౌలుకు ఇస్తున్నారు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ లేదా ఇతర వాణిజ్య ప్రయోజనాల కోసం మార్చబడిన సాగులో లేని భూములకు కూడ రైతు బంధు పథకం ద్వారా డబ్బులు వర్తిస్తుంది. ఫలితంగా దాని ప్రయోజనం ఎంతమాత్రం నెరవేరడం లేదు. అలాగే ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ భూములకు ఎకరానికి కనీసం మార్కెట్ ధర 40-50 కోట్ల రూపాయలపైగానే వుంటాయి, వీటికి కూడా రైతుబంధు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వాలు, సమాజం తీసుకునేవారు కూడ ఆలోచించాలి. అలాగే ప్రతీ జిల్లా కేంద్రం, నియోజకవర్గం కేంద్రం, మండల కేంద్రం పరిధిలో ముఖ్య ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలు కూడ విపరీతంగా పెరిగిపోయాయి. ఇలా పైన పేర్కొన్న భూములకు కూడా రైతు బంధు ఆపేయడం ద్వారా రాష్ట్రానికి సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధిపరంగా సాలీనా రాష్ట్రానికి ఇంచుమించుగా 10 వేల కోట్ల ఖర్చును అదా చేయవచ్చు.

తెలంగాణ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్రం అర్థిక పరిస్థితి కూడా ఏమాత్రం మంచిగా లేదు. గత ప్రభుత్వాలు వరుసగా చేసిన అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. విచ్ఛిన్నమైన తెలంగాణ అర్థిక పునర్నిర్మాణానికి సంపన్నులు, ఆర్థిక స్థోమత ఉన్న తెలంగాణ భూ యజమానులందరూ ముందుకు వచ్చి తమ రైతుబంధు సొమ్మును స్వచ్ఛందంగా వదులుకోవాలి. గివ్ ఇట్ అప్ - రైతుబందు ఉద్యమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా ఉద్యమంలో చేరాలి. ఈ సహాయాన్ని వదులుకునే ప్రతి భూయజమాని నిరుపేద రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంలో సహాయం చేసినట్టవుతారు. ఇప్పటికే అప్పుల భారంతో బాధపడుతున్న రాష్ట్రానికీ ఇది నిజంగా మంచి ఆర్థిక బహుమతిగా ఉంటుంది.

మేడారం కు 4,479 బస్సులు

4,479 బస్సుల కేటాయింపు

ఈ జాతరకు వచ్చే భక్తులు వరంగల్ వరకూ రైలు లేదా బస్సుల్లో చేరుకోవాలి. అక్కడినుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే ప్రభుత్వం 4,479 బస్సులను ఈ జాతర కోసం కేటాయించింది. బుధవారం నుంచి ఆదివారం వరకు జరకు జరిగే జాతరకు 4,479 బస్సులు భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ఏర్పాటు చేసింది. వీటితోపాటు పాఠశాల, కళాశాల బస్సుల్లాంటి ప్రైవేటు వాహనాలు కూడా మరో 1500 వరకు ఏర్పాటు చేసింది. ఇలా సుమారు 6 వేల బస్సులు ఐదు రోజుల పాటు మేడారం భక్తుల కోసం నడపనున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల నుంచి బస్సులు నిర్ధిష్ట ప్రదేశాలకు చేరుకున్నాయి. బస్‌స్టేషన్లన్నీ కిటకిటలాడుతున్నాయి. మరోవైపు రైల్వే అధికారులు ఈసారి 30 ప్రత్యేక రైళ్లను మేడారం కోసం తిప్పుతున్నారు.

-పగిడిద్దరాజు ప్రతిరూపాలతో పూజారుల పయనం

టి మీడియా, ఫిబ్రవరి 20,వరంగల్, ఫిబ్రవరి 20: రెండేళ్లకోసారి మాఘమాసంలో నాలుగురోజుల పాటు నిర్వహించే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ వాసులకు ప్రత్యేకం. తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈ జాతర జరుగుతుంది. ఈ వేడుకలో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా కోటిమందికి పైగా భక్తులు తరలివస్తారు. కుంభమేళా తర్వాత అదే స్థాయిలో జరిగే అతిపెద్ద జాతర ఇది. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరగనున్న ఈ జాతరకు వచ్చే భక్తులు మొదట ఊరి పొలిమేరలోని జంపన్నవాగులో స్నానం చేస్తారు. ఆ తరువాత సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వెళ్తారు. రేపు మేడారం జాతరలో తొలి ఘట్టం మొదలుకానుంది. ఏటూరునాగారం మండలం కొండాయి నుండి గోవిందరాజు.. గంగారం మండలం పోనుగొండ్ల నుండి పగిడిద్దరాజు ప్రతిరూపాలతో పూజారులు మేడారంకు పయనం కానున్నారు. కాలి నడకన రేపు సాయంత్రం మేడారంకు పూజారులు చేరుకోనున్నారు. పూనుగొండ్ల నుండి వస్తున్న క్రమంలో పూజారులు ఏడు వాగులు దాటి పగిడిద్దరాజుకు రానున్నారు.మేడారం మహా జాతరకు పోలీసులు సర్వం సిద్ధం చేశారు. సమ్మక్క సారక్కను వనం నుంచి జనం మధ్యకు తీసుకు వచ్చే రోప్ పార్టీని రెడీ చేశారు. 14,000 మంది సిబ్బందితో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సమ్మక్క సారక్కను తీసుకొచ్చే క్రమంలో మూడంచెల రోప్ పార్టీ భద్రత రిహార్సల్స్ చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సమ్మక్కని తీసుకువచ్చే క్రమంలో అనుసరించే విధానాలపై జిల్లా ఎస్పీ శభరీష్ రోప్ పార్టీకి దిశానిర్దేశం చేశారు. చిలకలగుట్ట నుండి మేడారం గద్దెల వరకు, అటు కన్నెపల్లి నుండి మేడారం వరకు రోప్ పార్టీ డ్రిల్ నిర్వహించారు.

వాడీవేడిగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం

- అధికారుల తీరుపై కార్పొరేటర్ల ఆగ్రహం

టి మీడియా, ఫిబ్రవరి 20, హైదరాబాద్ బ్యూరో : అసెంబ్లీ సమావేశాలకు ఏ మాత్రం తీసిసోని విధంగా జరిగింది జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్. కొందరు సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం కాసేపు నడిచింది. రెండో రోజు కౌన్సిల్‌లో బడ్జెట్‌పై చర్చ హాట్‌హాట్‌గా సాగింది. మంగళవారం ఉదయం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం జరిగింది.రాష్ట్రంలో అధికార మార్పిడి తరువాత జరిగిన మొదటి బల్దియా సమావేశం వాడివేడిగా సాగింది. అన్ని పార్టీల కార్పొరేటర్లు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తమ డివిజన్లలోని సమస్యలను మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యాలయాల్లో కూర్చొని సంతకాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు పర్యవేక్షించాలని బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు సూచించారు. వీరికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులు కూడా మద్దతు తెలిపారు. వీధి దీపాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా సభలో కౌన్సిలర్లు ప్రజా సమస్యలను ఎకరువు పెట్టారు. హైదరాబాద్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని.. కుక్కలు కరిసి జనాల ప్రాణాలు పోతున్నాయని కార్పొరేటర్లు ముక్తకంఠంతో ఆందోళన వ్యక్తం చేశారు. అయినా పట్టించుకోరా అంటూ అధికారులను కార్పొరేటర్లు నిలదీశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ తక్కువ, ఫంక్షన్స్ ఎక్కువ అని కార్పొరేటర్లు చెబుతున్నారు..కార్పొరేటర్లను అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేటర్లను కుక్కల కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. కనీసం అధికారులు తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతల మధ్య వాదనలు జరిగాయి. జీహెచ్ఎంసీలో అన్ని సమస్యలే ఉన్నాయని.. హైదరాబాద్ పరువు పోతుందని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు.. నిన్నటి కౌన్సిల్ సమావేశం వాడీవేడీగా జరిగిన విషయం తెలిసిందే. ఈరోజు లంచ్ లోపు గ్రేటర్ హైదరాబాద్ సమస్యలపై చర్చ జరుగనుంది. మధ్యాహ్నం లంచ్ తరువాత 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రూ.8,437 కోట్ల జీహెచ్ఎంసీ బడ్జెట్‌ను మేయర్ ప్రవేశపెట్టారు. రూ.7937 కోట్ల సాధారణ బడ్జెట్, రూ.500 కోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం బడ్జెట్‌ను రూపొందించారు.

మినీ జాతరలకు సర్వంసిద్ధం

-మేడారం కు సమాంతరంగా 24 చోట్ల
-వివిధ శాఖల అధికారులతో సమీక్ష

టి మీడియా, ఫిబ్రవరి 20,ఉమ్మడి కరీంనగర్ బ్యూరో: జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే మేడారం జాతరకు సమాంతరంగా 24 చోట్ల సమ్మక్క-సారలమ్మ మినీ జాతరలకు కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామం, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గోలివాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఓబులాపూర్ గ్రామం, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చిల్వ కుదూర్ గ్రామాల్లో జరిగే జాతరలకు భక్తులు భారీగా తరలివస్తారు. ఈ జిల్లాల కలెక్టర్లు ఇటీవల వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. ఈ ఆలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు, గర్భిణుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయి. ఆయా ఆలయాల చుట్టూ సీసీ రోడ్లు వేయడం, లైటింగ్ ఏర్పాట్లు చేయడం, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ స్థలాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మందులతో పాటు వైద్యులు, ఇతర సిబ్బందితో తాత్కాలిక వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు ఉంటాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు పోలీసు బలగాలను మోహరించి పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లు చేసింది.ఇక వరంగల్‌కు 110 కిలోమీటర్ల దూరంలో మేడారం కీకారణ్యంలో ప్రతి రెండేళ్లకోసారి ఈ జాతర జరుగుతుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర నిర్వహిస్తున్నారు. మొదటి రోజు 21వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు కన్నేపల్లి నుంచి సారలమ్మను, కొత్తగూడ మండలం పూనుగుండ్ల నుంచి పగిడిద్దరాజును, తాడ్వాయి మండలం కొండాయి నుంచి గోవిందరాజును గద్దెల పైకి తీసుకు వచ్చి ప్రతిష్టిస్తారు. ఇక 22వ తేదీన సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. శుక్రవారం దేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం దేవతలు వనప్రవేశం చేస్తారు. ఈ నాలుగు రోజులు మేడారం జనారణ్యంగా మారిపోతుంది. సమ్మక్క, సారలమ్మ ఆగమనంతో మొదలుకొని దేవతలను గద్దెల వద్ద ప్రతిష్టించడం, వన దేవతల పూజలు, వన ప్రవేశం వంటి ఘట్టాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతాయి.

విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

టీ మీడియా, ఫిబ్రవరి 20,గోవిందరావుపేట: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సమ్మక్క భర్త పగిడిద్దరాజును తీసుకువచ్చే పెనక వంశీయులు, భక్తుల విడిది కోసం ఏర్పాటుచేసిన నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంతిభవనాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూను గుండ్ల గ్రామం నుండి మేడారం జాతరకు సమ్మక్క భర్త పగిడిద్దరాజు ను తీసుకువస్తున్న క్రమంలో సాయంత్రం వేళ లక్ష్మీపురంలో విడిది చేసి మరుసటి రోజు ఉదయం మేడారం ప్రయాణం కొనసాగుతుంది. గతంలో పకడిద్దరాజు భక్తజనం పెనక వంశీయులు విశ్రాంతి తీసుకున్నటకు గ్రామస్తులను వారి గృహాలను వినియోగించుకునేవారు ప్రస్తుతం వారి విడిది కొరకు ప్రభుత్వ నిధులతో నూతన భవనాన్ని నిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ భవనం పగిడిద్దరాజును తీసుకువచ్చే వారి విశ్రాంతి కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గ్రామ పెద్దలు పూజారులు పెనక ఇదయ్య సమ్మయ్య కృష్ణయ్య సమ్మక్క సారయ్య విజయలక్ష్మి సత్యనారాయణ లక్ష్మయ్య రవి నరేష్ సంతోష్ మరియు పెనక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు

టీ మీడియా, ఫిబ్రవరి 20,ఢిల్లీ: పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలకు నిర్వహించనున్నట్టు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ఆయన నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో (NEP-2020) విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. "2025-26 అకడమిక్ సెషన్ నుంచి పది, 12వ తరగతి బోర్డు పరీక్షలను విద్యార్థులు ఏడాదిలో రెండు సార్లు రాసే వీలు కల్పించనున్నాం. ఇందులో ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థులకు ఒత్తిడికి దూరం చేసిన నాణ్యమైన విద్యను అందించడమే మా సర్కారు లక్ష్యం. ఈ ఫార్ములా దేశాన్ని 2047 నాటికి వికసిత భారతంగా తీర్చిదిద్దుతుంది" అని వెల్లడించారు.

స్పష్టత లేదు

పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర విద్యాశాఖ గతేడాది ఆగస్టులో కొత్త కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించిన విషయం తెలిసిందే. దాని ప్రకారం.. టెన్త్, ఇంటర్ బోర్డు పరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించాలని ప్రతిపాదించారు. ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు ప్రిపేర్ అయ్యేందుకు తగినంత సమయం దొరకడంతో పాటు మంచి పనితీరు కనబరిచేందుకు వీలుంటుందని విద్యాశాఖ పేర్కొంది. అయితే, ఈ పరీక్షలు ఎలా నిర్వహిస్తారన్న విషయంలో అస్పష్టత నెలకొంది. సెమిస్టర్ పద్ధతిలో పెడతారా, లేక మొత్తం సిలబస్‌పై రెండు సార్లు నిర్వహిస్తారా? అనే విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఇక, కొత్త ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. 11, 12 తరగతుల విద్యార్థులు రెండు లాంగ్వేజ్‌లను కచ్చితంగా అభ్యసించాలని.. వీటిలో ఒకటి భారతీయ భాష అయి ఉండాలని నిర్ణయించారు.

కోడికత్తి కేసు విచారణ ఏప్రిల్ 19కి వాయిదా

టీ మీడియా, ఫిబ్రవరి 20, విశాఖపట్నం : సీఎం జగన్ పై కోడికత్తితో దాడి చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాస్‌కు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. పలు షరతులతో బెయిల్ ఇచ్చింది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కేసు విచారణలో భాగంగా శ్రీను తొలిసారి కోర్టుకు హాజరయ్యాడు. ఎన్ఐఏ కోర్టు జడ్జి సెలవులో ఉండటంతో ఎన్ఐఏ ఇన్చార్జ్ కోర్టుకు హాజరయ్యాడు. కేసు తదుపరి విచారణను ఎన్ఐఏ ఇన్చార్జ్ కోర్టు ఏప్రిల్ 19కి వాయిదా వేసింది. లాయర్ సలీమ్ మాట్లాడుతూ ఈ కేసులో జగన్ తన వాంగ్మూలం ఇవ్వాలన్నారు. ఈ కేసులో లోతైన విచారణ జరగాలంటూ సీఎం జగన్ హైకోర్టులో వేసిన పిటిషన్‌పై పోరాడతామని తెలిపారు. ఎన్నికలకు ముందే ఈ కేసు క్లోజ్ అయ్యేలా ప్రయత్నం చేస్తామన్నారు. సీఎం వాంగ్మూలం ఇస్తే ఈ కేసు 90% క్లోజ్ అవుతుందని అన్నారు.

కంకవనాన్ని సమ్మక్క, సారక్క, పగిడిద్దరాజు గద్దెల వద్ద ప్రతిష్టాపన

- చేసిన సింగరేణి యాజమాన్యం

టీ మీడియా, ఫిబ్రవరి 20, రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ లోని ఆర్కే వన్ ఏ గాని సమీపంలో మంగళవారం సమ్మక్క, సారక్క జాతర నిర్వహణకు ముందుగా కంకవనానికి భక్తిశ్రద్ధలతో,సాంప్రదాయంగా పూజారులచే పూజలు జరిపించి, కంకవనాన్ని సమ్మక్క, సారక్క, పగిడిద్దరాజు గద్దెల వద్ద ప్రతిష్టాపన చేసి జాతరను ప్రారంభించడం జరిగింది. ఫిబ్రవరి 21న సారలమ్మ తల్లి గద్దెకు చేరుకుంటుంది,అలాగే ఫిబ్రవరి 22వ తేదీన సమ్మక్క తల్లి గద్దెకు చేరుకుంటుంది. కావున భక్తులందరూ వచ్చి సమ్మక్క , సారలమ్మ లను దర్శించుకుని, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని సింగరేణి యాజమాన్యం కోరుకుంటుంది. ఈ కార్యక్రమంలో జిఎం మనోహర్, గని మేనేజర్, అధికారులు, యూనియన్ నాయకులు, భక్తులందరూ పాల్గొన్నారు.

లడఖ్‌లో కంపించిన భూమి



టీ మీడియా, ఫిబ్రవరి 20, లడఖ్ : కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్ లో భూకంపం సంభవించింది. కార్గిల్ జిల్లాలో సోమవారం రాత్రి భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.2గా నమోదైనట్లు తెలిపింది. కార్గిల్‌కు వాయువ్యంగా 148 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూకంపం ధాటికి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. అయితే ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని స్థానిక అధికారులు తెలిపారు. మరోవైపు లడఖ్‌లో ఆదివారం రాత్రి నుంచి అక్కడక్కడా మంచు పడుతోంది.

ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

టి మీడియా, ఫిబ్రవరి 20,హైదరాబాద్ : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారిణి సోమవారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలోని మాసబ్‌ట్యాంక్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీర్‌గా పని చేస్తున్న కే జగజ్యోతి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్ బడుకం గంగన్న నుంచి రూ. 84 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో గంగన్న ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు.. ఆమె లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ క్రమంలో జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ నగదు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఇప్పటి వరకు మొత్తం రూ. 65 లక్షల నగదు, 4 కిలోల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు తెలిపారు. జగజ్యోతి ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. జగజ్యోతిని కోర్టులో ప్రవేశపెట్టే కంటే ముందు ఆమెకు ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

అవినీతి అధికారులుపై... ఏసీబీ కొరడా..

-లెక్కలు తేలుస్తున్న బాస్

టి మీడియా, ఫిబ్రవరి 20, హైదరాబాద్ బ్యూరో : తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పలువురు అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేస్తోంది. చిన్న పనులకు సైతం లక్షల్లో లంచం డిమాండ్ చేస్తూ, ప్రజల కష్టార్జితాన్ని పిలిచి పిప్పి చేస్తున్నారు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు. అలాంటి అవినీతి అనకొండలపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తోంది. బాలకృష్ణ, ఒక జ్యోతి, ఒక సత్యనారాయణ, ఒక లచ్చు నాయక్.. వీరంతా ప్రభుత్వంలో పని చేస్తున్న ఉన్నతాధికారులు. ప్రజలకు అందించాల్సిన సేవలను నిర్వర్తించడం వీరి కర్తవ్యం. కానీ వీరు తమ కర్తవ్యాన్ని అడ్డం పెట్టుకుని సొంత అక్రమ ఆర్థిక సంపాదనను అంతకింతకు పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ప్రజల కష్టార్జితాన్ని పీల్చి పిప్పి చేసి, చిన్న పనులకు సైతం లక్షల రూపాయల లంచాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి శాఖలోనూ అవినీతి అనకొండలు ఉన్నారు. వీరి భరతం పట్టేందుకు ఏసీబీ అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు. ఇటీవల కాలంలో ప్రజల నుండి లంచం డిమాండ్ చేస్తున్న పలువురు అధికారులను ఏసీబీ అరెస్టు చేసింది. ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతిని ఏసీబీ అధికారులు ఫిబ్రవరి 19న అరెస్టు చేశారు. మాసబ్ ట్యాంక్ లో ఉన్న తన కార్యాలయంలో ఒక బాధితుడు నుండి 84 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా ఆమెను పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని గాజుల రామారంలో జువైనల్ బాయ్స్ హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. అయితే ఆ సాంక్షన్ బిల్లులపై సంతకం చేసేందుకు ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి 84 వేల రూపాయలు డిమాండ్ చేసింది. దీంతో బాధితులు గంగన్న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సోదాల అనంతరం బాధితుడు దగ్గర నుండి 84 వేల రూపాయలు తీసుకున్నందుకు ఆధారాలు రుజువు కావటంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం జ్యోతి నివాసంలోను ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మెహదీపట్నంలో ఉన్న జ్యోతి నివాసంలో ఎస్సీబీ అధికారులు భారీగా అక్రమ సంపాదన గుర్తించినట్టు సమాచారం. జ్యోతి ఇంట్లో ఎక్కడపడితే అక్కడ నగదు, బంగారం లభించినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో సోదాల సమయంలో 65 లక్షల రూపాయల నగదుతో పాటు నాలుగు కిలోల బంగారు అభరనాలు దొరికాయి. దీంతో జ్యోతి పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మరోవైపు సోదాల సమయంలో జ్యోతికి అనారోగ్య సమస్యల తలెత్తడంతో, ఆమెను ఉస్మానియా హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. ఆమె పూర్తిగా కోరుకున్న తర్వాత నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో జ్యోతిని అధికారులు హాజరు పరిచనున్నారు. ఇక అవినీతి తిమింగలం హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్

శివ బాలకృష్ణ గురించి పుట్టలుగా కథలు బయటపడ్డాయి. ఆయన అక్రమ సంపదలను కొలిచేందుకు 20 రోజులుగా ఏసీబీ దర్యాప్తు చేస్తూనే ఉంది. హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్గా పనిచేయడంతో పాటు రేరా సెక్రటరీగాను శివ బాలకృష్ణ పని చేసిన హయాంలో ఇష్టానుసారంగా అనుమతులు, బిల్డింగ్ లేఔట్ పర్మిషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో సంబంధాలు, ఇలా ఒకటేమిటి అనేక అంశాల్లో శివ బాలకృష్ణ వేలు పెట్టాడు. అందిన కాడికి పుచ్చుకోవడం దొరికినంత దోచుకోడం శివ బాలకృష్ణ వ్యవహరించినట్టు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివ బాలకృష్ణ తో పాటు అతని సోదరుడు శివ నవీన్ కుమార్ ను సైతం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అవినీతి అనకొండలుగా ఉన్న అధికారులు తమ పేరు మీదే కాకుండా తమ కుటుంబ సభ్యుల పేరు మీద బినామీ ఆస్తులను కూడా పెట్టి అక్రమ సంపాదనకు అధిపతులుగా మారుతున్నారు. ఇంట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలు మిగతా వారందరినీ ఎలాగోలా సెటిల్ చేయొచ్చు అనే ఉద్దేశంతో చాలా మంది ఉంటారు. ఈ విషయంలో శివ బాలకృష్ణ మరో అడుగు ముందుకు వేసి తన కుటుంబ సభ్యులందరినీ సెటిల్ చేసేశాడు. భార్య కూతురు కొడుకు తమ్ముడు తమ్ముడు భార్య పేరు మీద భూములు రిజిస్టర్ చేయించాడు. జనగాం, మెదక్, యాదాద్రి భువనగిరి ప్రాంతాల్లో శివ బాలకృష్ణ బినామీలకు కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. అయితే శివ బాలకృష్ణ వెనుక ఉన్న పెద్దల గురించి ఏసీబీ త్వరలోనే దర్యాప్తు చేయనున్నట్టు సమాచారం. ఇక మరో అవినీతి అనకొండను ఏసీబీ అధికారులు కొద్దిరోజుల క్రితం అరెస్ట్ చేశారు. షామీర్‌పేట్ తాసిల్దార్‌గా పనిచేసిన సత్యనారాయణ ట్రాప్ కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. ఒక భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్ ఇచ్చేందుకు షామీర్‌పేట్ తాసిల్దార్ సత్యనారాయణ 30 లక్షల రూపాయలు డిమాండ్ చేశాడు. ఇరిగేషన్ లో ఉన్న ఒక భూమికి క్లియరెన్స్ ఇచ్చి పాస్ బుక్కులు మంజూరు చేసేందుకు 30 లక్షల రూపాయలు డిమాండ్ చేశాడు. అందులో 10 లక్షల రూపాయలను తాసిల్దార్ సత్యనారాయణకు ఇచ్చాడు బాధితుడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శామీర్‌పేట్ తాసిల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ వ్యవహారంలో షామీర్‌పేట్ తహసిల్దార్ సత్యనారాయణతో పాటు అతని డ్రైవర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన ప్రభుత్వం జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ లచ్చు నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ కావటంతో వివిధ సర్జికల్ టెండర్లకు సంబంధించిన అనుమతులు సూపరిండెంట్ చేతిలో ఉంటాయి. అయితే సర్జికల్ ఐటమ్స్‌ను నాన్ టెండర్ విభాగంలో మంజూరు చేసేందుకు బాధితుడు దగ్గర నుండి 3 లక్షల రూపాయల డిమాండ్ చేశాడు సూపరిండెంట్ లచ్చు నాయక్. దీంతో బాధితుడు అధికారులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించిన తర్వాత నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరిండెంట్ లచ్చు నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇలా అవినీతి అక్రమార్కుల భరతం పడుతున్నారు ఏసీబీ అధికారులు. గత కొన్ని నెలల వరకు కేవలం ట్రాప్ కేసులపై మాత్రమే దృష్టి సారించింది. ఏసీబీ ఐజీగా సీవీ ఆనంద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులు మరింత దూకుడు పెంచారు. ఆదాయానికి నుంచి ఆస్తులు కూడపెట్టుకున్న అధికారుల కేసులను ఏసీబీ ఫోకస్ చేసింది. రానున్న రోజుల్లో మరి కొంతమంది అధికారులపైన ఏసీబీ కొరడా ఝుళిపించనున్నట్లు సమాచారం.

మరో 20, 30 ఏళ్లు జగన్ సీఎంగా ఉండాలి..

-వైసీపీ విజయానికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే ఆర్కే వ్యాఖ్యలు

టీ మీడియా, ఫిబ్రవరి 20,మంగళగిరి: లో వైసీపీ ఎవర్ని బరిలో నిలిపినా సహకరిస్తా.. మళ్లీ వైసీపీ విజయానికి కృషి చేస్తా.. 2024ఎన్నికల్లో బీసీ వ్యక్తి చేతిలో టీడీపీ ఓటమి ఖాయం.. అంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం.. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైసీపీ గూటికి చేరారు. మధ్యాహ్నం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ వైసీపీ కండువా కప్పి ఆర్కేను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగళగిరి రాజకీయాలు.. పలు విషయాలపై చర్చించారు. అనంతరం.. ఆళ్ల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తున్న వ్యక్తి జగన్ అంటూ ఆర్కే ప్రశంసలు కురిపించారు. మరో 20, 30ఏళ్లు జగన్ సీఎంగా ఉండాలంటూ ఆర్కే ఆకాక్షించారు. జగన్ ఉంటే పేదవాళ్ల జీవితాలు అద్భుతంగా మారతాయన్నారు. వై నాట్ 175, క్లీన్‌స్వీప్ 25 సుసాధ్యం కావాలంటూ ఆశాభావం వ్యక్తంచేశారు. అనుకోకుండా 2నెలలు పార్టీకి దూరంగా ఉండాల్సి వచ్చిందని.. రాష్ట్రంలో పేదలకు మంచి జరగకూడదన్నదే విపక్షాల పట్టు అంటూ విమర్శలు కురిపించారు. విపక్షాల ప్రయత్నాలు ఫలించకూడదనే వైసీపీలోకి వచ్చానంటూ ఆర్కే వివరించారు. పార్టీలో చేరిన అనంతరం ఆర్కేకు మంగళగిరిలో పార్టీ గెలుపు బాధ్యతను అప్పగించారు జగన్. అలాగే పొన్నూరులోనూ అభ్యర్థి ఎంపిక, గెలుపు బాధ్యత ఆర్కేకే ఇచ్చారు..! గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఆర్కే కీలక పాత్ర పోషించాలని కోరారు. ఆర్కే చేరికతో మంగళగిరిలో వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

అసలేం జరిగిందంటే..

గత డిసెంబర్‌లో వ్యక్తిగత కారణాలతో వైసీపీ , మంగళగిరి ఎమ్మెల్యే పదవికి ఆళ్ల రాజీనామా చేశారు. ఆ సమయంలో ఆయన రాజీనామాపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈలోపు ఆర్కే షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నెల వ్యవధితోనే తిరిగి సొంత గూటికి చేరాలని నిర్ణయించుకున్నారు.

జయలలిత బంగారం ప్రభుత్వానిదే

-బెంగళూర్ కోర్టు

టి మీడియా, ఫిబ్రవరి 20,చెన్నై: తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన బంగారు ఆభరణాల విషయంలో బెంగళూరు కోకీలక తీర్పు వెలువరించింది. ఆ ఆభరణాలను తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆభరణాల అప్పగింతకు మార్చి 6, 7 తేదీలను న్యాయస్థానం ఖరారు చేసింది. ఆ రెండు రోజుల్లో ఆ ఆభరణాలను తీసుకెళ్లేందుకు ఆరు ట్రంకు పెట్టెలతో రావాలని తమిళనాడు ప్రభుత్వాన్ని బెంగళూరు ప్రత్యేక కోర్టు ఆదేశించింది. మొత్తం 27 కేజీల బంగారు, వజ్రా భరణాలతో పాటు, 700 కేజీలకుపైనే వెండిని ప్రభుత్వానికి అప్పగించనుంది. బంగారు ఆభరణాలు తీసుకోవడానికి ఒక అధికారిని నియమించినట్టు న్యాయస్థానం తెలిపింది. తమిళనాడు హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజీపీ ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించింది. కోర్టు నుంచి ఆభరణాలను స్వాధీనం చేసుకునే సమయంలో ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, ఆరు పెద్ద ట్రంకు పెట్టెలు, అవసరమై భద్రత సిబ్బందితో రావాలని ఆదేశించింది. నగలను తమిళనాడు రాష్ట్రానికి అప్పగించేందుకు ఆ రెండు రోజుల్లో స్థానిక పోలీసులతో అవసరమైన భద్రతా ఏర్పాట్టు చేయాలని అధికారులను ఆదేశించింది.

అదేవిధంగా.. ఈ కేసులో తమిళనాడు ప్రభుత్వం.. కర్ణాటకకు లిటిగేషన్ ఫీజుగా రూ.5 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈమెకు లెక్కకు మించి ఆస్తులున్నాయనే విషయం అందరికీ తెలిసిందే. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి అధికారులు పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత అక్రమ కేసులో జయ దోషిగా తేలడంతో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేండ్లు జైలు శిక్ష, రూ.100 కోట్లు జరిమానా విధించింది. అలాగే స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్బీఐ, ఎస్బీఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని స్పష్టం చేసింది. అయితే ఇంతలోనే జయలలిత మరణించారు.

ఈ క్రమంలోనే దీనిపై మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించింది. జయలలిత చరాస్తులు, స్థిరాస్తులను వేలం వేయడమే ప్రత్యేక కోర్టు ప్రస్తుత విచారణలో ఉంది. ఆభరణాలను వేలం వేసిన తర్వాత కోర్టు ఆమె స్థిరాస్తులను వేలానికి తీసుకురానుంది. కర్ణాటక ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వస్తువులు.. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలతోపాటు పలు వస్తువులన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయి. అందులో 7 కిలోల బంగారు, వజ్రా భరణాలు, 700 కిలోల వెండి వస్తువులు ఉన్నాయి. వీటితోపాటు ఖరీదైన చెప్పులు, పట్టుచీరలు, వీడియో క్యాసెట్లు, లాకర్లతోపాటు పలు వస్తువులు కూడా ఉన్నాయి. అదేవిధంగా ఆమెకు సంబంధించిన రూ,1.93 లక్షల నగదు కూడా ఉంది. వీటన్నింటినీ తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని కర్ణాటకలోని బెంగళూరు కోర్టు తాజాగా నిర్ణయించింది.

ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఏకగ్రీవం ఎన్నిక

-కాంగ్రెస్ నుంచి రేణుకా , అనిల్ కుమార్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు

టీ మీడియా, ఫిబ్రవరి 20,హైదరాబాద్: తెలంగాణ నుంచి రాజ్యసభ ఎంపీలుగా ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు సీట్లకు మూడు నామినేషన్లే రావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు...అనిల్ కుమార్ యాదవ్ కు రిటర్నింగ్ అధికారులు ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు. రేపు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని రేణుకా చౌదరి తీసుకోనున్నారు. ఇది ఇలా ఉంటే రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో 3 స్థానాలకు ముగ్గురే ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు.. శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ నామినేషన్లు వేశారు. అయితే వారి నామినేషన్లను ఈసీ తిరస్కరించడంతో ఈ ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను నేడు అధికారికంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

పెద్దల సభకు సోనియా ఎకగ్రీవం

టీ మీడియా, ఫిబ్రవరి 20,ఢిల్లీ: పాతికేండ్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తొలిసారి పెద్దల సభలోకి అడుగుపెట్టబోతున్నారు. రాజస్థాన్ నుంచి ఆమె రాజ్యసభ కు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం గుజరాత్ నుంచి ఎలాంటి పోటీ లేకుండానే రాజ్యసభకు ఎన్నికయ్యారు. గతంలో 2012, 2018లో నడ్డా హిమాచల్ ప్రదేశ్ నుంచి ఎగువసభకు ప్రాతినిధ్యం వహించగా అక్కడ వారికి తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ఆయన గుజరాత్‌కు మాకాం మార్చారు.

పేలిన సిలిండర్లు.. పూరిగుడిసెలు దగ్ధం

టీ మీడియా, ఫిబ్రవరి 20,కరీంనగర్ : లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలో సుభాష్ నగర్ లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో 15 పూరిగుడిసెలు దగ్ధమయ్యాయి. మంటల ధాటికి ఇళ్లలోని వంట గ్యాస్ సిలిండర్లు పేలాయి. దాదాపు 10 సిలిండర్లు పేలినట్లు తెలిసింది. సమాచ

మేడారం జాతర ఎఫెక్ట్, సాధారణ ప్రయాణికులకు అలర్ట్

టి మీడియా, ఫిబ్రవరి 20.,హైదరాబాద్:తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ మహా జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నాయి. రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరలో భక్తుల రద్దీకి అనుగుణంగానే ఈ 6 వేల ప్రత్యేక బస్సులను నడపుతోంది. అయితే జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో బస్సులను మేడారం జాతరకు నడుపుతున్నందున రెగ్యూలర్ సర్వీసులను తగ్గించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అన్నారు. జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని సాధారణ ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసీ రిక్వెస్ట్ చేసింది. జాతర పూర్తయ్యేవరకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరింది.అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే మేడారం జాతరకు సమాంతరంగా 24 చోట్ల సమ్మక్క-సారలమ్మ మినీ జాతరలకు కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామం, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గోలివాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఓబులాపూర్ గ్రామం, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చిల్వ కుదూర్ గ్రామాల్లో జరిగే జాతరలకు భక్తులు భారీగా తరలివస్తారు.ఈ జిల్లాల కలెక్టర్లు ఇటీవల వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. ఈ ఆలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు, గర్భిణుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయి. ఆయా ఆలయాల చుట్టూ సీసీ రోడ్లు వేయడం, లైటింగ్ ఏర్పాట్లు చేయడం, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ స్థలాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటారు.

2018 పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్

టీ మీడియా, ఫిబ్రవరి 20, సుల్తాన్‌పూర్ : పరువునష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు మంగళవారం బెయిల్ జారీ చేసింది. ఆగస్ట్ 2018లో బిజెపి నేత విజయ్ మిశ్రా దాఖలు చేసిన పరువు నష్టం కేసుపై విచారణకు హాజరు కావాలని సుల్తాన్‌పూర్‌లోని జిల్లా సివిల్ కోర్టు అతనికి 36 గంటల ముందే సమన్లు జారీ చేసింది. దీంతో రాహుల్ మంగళవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జిల్లా కోర్టు రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ విజయ్ మిశ్రా కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేపడుతున్నందున జనవరి 18న ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో చివరి విచారణకు హాజరు కాలేకపోయారు. నిజాయితీ, స్వచ్ఛమైన రాజకీయాలకు నిదర్శమని బిజెపి చెబుతోంది, కానీ హత్య కేసులో నిందితుడు ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో బిజెపి అధ్యక్షుడిగా అమిత్‌షా ఉన్నారు. కాగా, రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంతో 38వ రోజుకు చేరుకుంది. అమేథీ జిల్లాలోని ఫుర్సంత్‌గంజ్‌లో ప్రారంభమయ్యే యాత్ర ఈరోజు రాయ్‌బరేలీ, లక్నో వైపు సాగనుంది.

18 ఏళ్ల తర్వాత దుబాయ్ జైలు నుంచి విడుదల

టి మీడియా, ఫిబ్రవరి 20,రాజన్న సిరిసిల్ల:ఒక్కో దేశంలో ఒక్కోవిధంగా చట్టాలు అమలవుతుంటాయి. అయితే గల్ఫ్ కంట్రీస్ లో ఏ చిన్న తప్పు చేసినా జైలుకు వెళ్లాల్సిందే. అక్కడ కఠిన చట్టాలు అమలువుతుండటమే ఇందుకు కారణం. ఉపాధి అవకాశాల కోసం ఎంతోమంది తెలుగు రాష్ట్రాల నుంచి దుబాయ్ కు వలస వెళ్తుంటారు చాలామంది. అక్కడ తెలిసే తెలియక నేరాలకు పాల్పడి ఎంతోమంది జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా జైలు జీవితం గడుపుతున్న తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులు విడుదల కాబోతున్నారు. గత 18 ఏళ్లుగా దుబాయ్ లో శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు తెలంగాణ సోదరులు ఫిబ్రవరి 20వ తేదీ మంగళవారం విడుదల కానున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నాంపల్లి వెంకటి, దుండిగల్ లక్ష్మణ్, జగిత్యాల జిల్లాకు చెందిన శివరాత్రి హన్మంత్ అనే అన్నదమ్ములు శివరాత్రి మల్లేశం, శివరాత్రి రవిలను హత్య కేసులో దోషులుగా నిర్ధారించారు. శివరాత్రి మల్లేశం, రవి చిత్రాలు మంగళవారం విడుదల కానుండగా, అదే రోజు ఇండియాకు తీసుకురానున్నారు.శివరాత్రి హనుమత్ ను శుక్రవారం విడుదల చేసి భారత్ కు తీసుకొచ్చామని దుబాయ్ లోని తెలంగాణ ఎన్నారై సంస్థ జీడబ్ల్యూటీసీఏ అధ్యక్షుడు జువ్వాడి శ్రీనివాస్ రావు తెలిపారు. 2006లో దుబాయిలో నేపాల్ జాతీయుడి హత్య కేసులో ఆరుగురు తెలంగాణ ఎన్నారైలు దోషులుగా తేలారు. జగిత్యాల జిల్లాకు చెందిన సయ్యద్ కరీం పదేళ్ల జైలు శిక్ష అనంతరం విడుదలై ఎప్పుడో భారత్ కు బహిష్కరణకు గురయ్యాడు. దుండ్ల లక్ష్మణ్ ను ఐదు నెలల క్రితం విడుదల చేసి ఇంటికి పంపించారు.దశాబ్దం క్రితం దియాగా పిలిచే ఇస్లామిక్ చట్టం ప్రకారం నేపాల్ లోని బాధిత కుటుంబం వారికి క్షమాభిక్ష ప్రసాదించినప్పటికీ తెలంగాణవాదులు కొన్ని న్యాయపరమైన కారణాలతో జైలులో మగ్గుతున్నారు. యూఏఈ చట్టాలకు అనుగుణంగా తమను జైలు నుంచి విడుదల చేసేలా చూడాలని కేటీఆర్ దశాబ్ద కాలంగా యూఏఈ అధికారులతో తమ కేసును కొనసాగించారని తెలంగాణ ప్రవాసీయులు వెల్లడించారు.

సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి..

- రెగ్యులర్ సర్వీసులను తగ్గించాం

- ఆర్టీసీ ఎండీ సజ్జనార్

టీ మీడియా, పిబ్రవరి 20, హైదరాబాద్: మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రెగ్యులర్ సర్వీసులు తగ్గించడంతో సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరుతూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. 'తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నాం. రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరలో భక్తుల రద్దీకి అనుగుణంగానే ఈ 6 వేల ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపుతున్నది. జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటున్నది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో బస్సులను మేడారం జాతరకు తిప్పుతున్నదున.. రెగ్యూలర్ సర్వీసులను తగ్గించడం జరిగింది. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. కావున జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి పెద్ద మనుసుతో సహకరించాలని సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నాను. జాతర పూర్తయ్యేవరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వారిని కోరుతున్నాను. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు.

GSTIN-NO : 36FKPSI308PIZX Cell : 8919710365
టి-మీడియా
MEDIA
సామాజికం... ప్రజల పక్షం
epaper:tmedia.net.in YouTube
టి మీడియా ఆన్లైన్ సర్వీస్ & నూస్ ఏజెన్సీ
మీరు ఉన్న దగ్గర నుండే సేవలకోసం కాల్ చేయండి : 8500515365
➤ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ, స్వదేశి విద్య కోసం ఇచ్చే ఆర్థిక సహాయాల దరఖాస్తులు ప్రాసెసింగ్
➤ ఎమ్మెల్సీ ఓటు, జనరల్ ఓటు సమోదు కోసం
➤ లేబర్ డిపార్మెంట్ లైసెన్స్ అప్లికేషన్ ప్రాసెసింగ్
➤ కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో డిజిటల్ మీడియా నిర్వహణ కోసం
➤ ప్రభుత్వ పథకాలు ఇతర కాంపిటేటివ్ పరీక్షల దరఖాస్తులు ప్రాసెసింగ్ తదితర ఆన్లైన్ సర్వీస్‌లు

400 సీట్లు ఖాయం..



-రూ.32 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభం

-కశ్మీర్ పర్యటనలో ప్రధాని మోదీ..

టీ మీడియా, ఫిబ్రవరి 20,జమ్ముకశ్మీర్ :ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాలుగేళ్ల తర్వాత మంగళవారం జమ్ముకశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.32 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. 2014తో పోలిస్తే కశ్మీర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్ లోని వివిధ ప్రాంతాల ప్రజలతో వీడియో కాన్ఫరెన్స్‌తో ముచ్చటించారు. విద్యా , వైద్య రంగాల్లో జమ్ముకశ్మీర్‌కు కేంద్రం పెద్ద పీట వేస్తునట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 15000 మందికి జాబ్ సర్టిఫికేట్లను అందజేయడంతోపాటు.. వారందరినీ అభినందించారు. జమ్ముకశ్మీర్ యువత ఆకాంక్షలను తమ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందన్నారు మోదీ. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు. అవినీతిని , వారసత్వ రాజకీయాలను జమ్ముకశ్మీర్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు మోదీ. ఆర్టికల్ 370 జమ్ముకశ్మీర్ అభివృద్ధికి అడ్డంకి గా ఉందన్నారు మోదీ. అందుకే ఆర్టికల్ 370ని రద్దు చేసినట్టు తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమన్నారు.

లబ్ధిదారులతో సంభాషణ..

జమ్మూ కాశ్మీర్‌లో రూ. 32,000 కోట్ల విలువైన విద్య, రైల్వే, విమానయానం, రోడ్డు రంగాలకు సంబంధించిన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్మూ నుంచి ప్రధాని దేశవ్యాప్తంగా రూ. 13,500 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు.. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ , సెంట్రల్ యూనివర్శిటీలు ఉన్నాయి. అంతేకాకుండా.. జమ్మూ కాశ్మీర్‌లో కొత్తగా రిక్రూట్ అయిన సుమారు 1,500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. 'వికసిత్ భారత్, వికసిత్ జమ్మూ' కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల లబ్ధిదారులతో కూడా సంభాషించారు.

మోదీ ప్రారంభించిన రైల్వే ప్రాజెక్టులలో బనిహాల్-ఖరీ-సంబర్-సంగల్దాన్ (48 కి.మీ) మధ్య రైల్వే లైన్, కొత్తగా విద్యుద్దీకరించిన బారాముల్లా-శ్రీనగర్-బనిహాల్-సంగల్దన్ సెక్షన్ (185.66 కి.మీ) ఉన్నాయి. లోయలో తొలి ఎలక్ట్రిక్ రైలును, సంగల్దాన్, బారాముల్లా స్టేషన్ల మధ్య రైలు సర్వీసును ఆయన పచ్చాజెండా ఊపి ప్రారంభించారు. బనిహాల్-ఖరీ-సంబర్-సంగల్దాన్ సెక్షన్‌ను ప్రారంభించడం చాలా ముఖ్యమైనది. ఇది ప్రయాణికులకు మెరుగైన రైడ్ అనుభూతిని అందించే మార్గం పొడవునా బ్యాలస్ట్ లెస్ ట్రాక్వినియోగాన్ని కలిగి ఉంటుంది.భారతదేశం పొడవైన రవాణా సొరంగం -50 (12.77 కిమీ) ఖరీ, సుంబెర్ మధ్య భాగంలో ఉంది. రైల్వే ప్రాజెక్టులు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, పర్యావరణ సుస్థిరతను నిర్ధారించడానికి, ప్రాంతం యొక్క మొత్తం ఆర్థిక అభివృద్ధికి ఊతమిస్తాయని భావిస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల కోసం దాదాపు రూ.13,500 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ప్రాజెక్ట్‌లలోభిలాయ్, తిరుపతి, జమ్మూ, కాంచీపురం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ , అగర్తల (త్రిపుర), కాన్పూర్‌లో ఉన్న అధునాతన సాంకేతికతలపై మార్గదర్శక నైపుణ్యాల శిక్షణా సంస్థ, దేవప్రయాగ్ (ఉత్తరాఖండ్)లోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయ క్యాంపస్‌లు ఉన్నాయి. దేశంలోని మూడు కొత్త ఐఐఎంలు.. ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నం, కేంద్రీయ విద్యాలయాలకు (కెవిలు) 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్‌వి) భవనాల కోసం 13 కొత్త భవనాలను కూడా ఆయన ప్రారంభించారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సమగ్రమైన, నాణ్యమైన, సంపూర్ణమైన తృతీయ-సంరక్షణ ఆరోగ్య సేవలను అందించడానికి తన ప్రభుత్వ ప్రయత్నాలలో భాగంగా, ప్రధాని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , విజయపూర్ (సాంబా), జమ్మూ భవనాలను కూడా ప్రారంభించారు.ఫిబ్రవరి 2019లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వ 'ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన' కింద స్థాపించారు. 1,660 కోట్ల వ్యయంతో 227 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఆసుపత్రిలో 720 పడకలు, 125 సీట్లతో మెడికల్ కాలేజీ, 60 సీట్లతో నర్సింగ్ కాలేజీ, 30 పడకలతో ఆయుష్ బ్లాక్, రెసిడెన్షియల్ అకామిడేషన్ ఉన్నాయి. అధ్యాపకులు, సిబ్బందికి, విద్యార్థులకు హాస్టల్ వసతి, ఇతర సౌకర్యాలతో పాటు షాపింగ్ కాంప్లెక్స్, ఇతర ప్రాజెక్టులతోపాటు జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి మోదీ శంకుస్థాపన చేశారు. 40,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, కొత్త టెర్మినల్ భవనంలో రద్దీ సమయాల్లో సుమారు 2,000 మంది ప్రయాణికులకు సేవలు అందించే ఆధునిక సౌకర్యాలు ఉంటాయి. ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వే రెండు స్ట్రెచ్‌లు (44.22 కి.మీ) జమ్మూని కత్రాకు కలిపే, శ్రీనగర్ రింగ్ రోడ్డు నాలుగు-లేనింగ్ కోసం దశ-రెండవ దశలతో సహా ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి పచ్చజెండా.

-కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

టీ మీడియా, ఫిబ్రవరి 20,ఢిల్లీ: హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షణ భాగం (చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి- 182 కి.మీ) జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన తర్వాత ఆర్ఆర్ఆర్ దక్షణ భాగాన్నిజాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు కోరాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు అనుమతి , పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులుగా విస్తరించాల్సిన రాష్ట్ర రహదారుల జాబితాను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి అందజేశారు. ఆయా రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అధికారిక నివాసంలో మంగళవారం మధ్యాహ్నం కలిశారు. సుమారు గంటన్నరపాటు కొనసాగిన భేటీలో రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, జాతీయ రహదారుల పనులకు సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.తొలుత రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్తరన్ పార్ట్ చౌటుప్పల్-భువనగిరి-తుఫ్రాన్-సంగారెడ్డి-కంది పరిధిలో యూటిలిటీస్ (కరెంటు స్తంభాలు, భవనాల తదితరాలు) తొలగింపునకు సంబంధించి వ్యయం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై చర్చసాగింది. యూటిలిటిస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పది నెలల క్రితం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలపకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంబన నెలకొంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరించేందుకు సమ్మతిస్తూ ఎన్‌హెచ్ఏఐకు లేఖ పంపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీ వద్ద ప్రస్తావించగా ఆయన ఈ అంశంపై ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆరా తీశారు.

యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారులపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్‌లో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్‌కు సంబంధించి భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ ఐఎఫ్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి కోరిన రహదారుల వివరాలుమరికల్-నారాయణపేట్-రామసముద్ర-63 కి.మీ.పెద్దపల్లి-కాటారం-66 కి.మీ,పుల్లూర్-అలంపూర్-జటప్రోలు-పెంట్లవెల్లికొల్లాపూర్-లింగాల్-అచ్చంపేట-డిండి-దేవరకొండ-మల్లేపల్లి-నల్గొండ-225 కి.మీ.వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం-110 కి.మీ.. మన్నెగూడ-వికారాబాద్-తాండూర్-జహీరాబాద్-బీదర్-134 కి.మీ.కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం-165 కి.మీ.ఎర్రవెల్లి క్రాస్ రోడ్-గద్వాల-రాయచూర్-67 కి.మీ.జగిత్యాల-పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్-కిష్టంపేట-కల్వపల్లి-మోరంచపల్లి-రామప్ప దేవాలయం-జంగాలపల్లి-164 కి.మీసారపాక-ఏటూరునాగారం-93 కి.మీదుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట-రాయగిరి క్రాస్‌రోడ్-63కి.మీజగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం-100 కి.మీ.సిరిసిల్ల-వేములవాడ-కోరుట్ల-65 కి.మీభూత్పూర్-నాగర్‌కర్నూల్-మన్ననూర్-మద్దిమడుగు (తెలంగాణ)-గంగలకుంట-సిరిగిరిపాడు-166 కి.మీ.కరీంనగర్-రాయపట్నం-60 కి.మీ

మార్చి 9 తర్వాతే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్

టి మీడియా, ఫిబ్రవరి 20,న్యూఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను మార్చి 9 తర్వాత ప్రక టించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు మంగళవారం తెలిపాయి. 18వ లోక్‌సభ సభ్యులను ఎన్నుకునే సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ మరియు మే నెలల్లో జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) కసరత్తు పూర్తయినట్లు తెలుస్తోంది.లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి గత కొన్ని రోజులుగా ఇసిఐకి చెందిన అధికారుల బృందం వరుసగా పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. వివిధ రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. దీంతో మార్చి 8-9 తేదీల్లో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఇసి బఅందం జమ్మూకాశ్మీర్‌లో పర్యటించనున్నారు. బలగాల లభ్యత ఆధారంగా ఎన్నికలపై నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని పేర్కొన్నాయి. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించన